క్లుప్తంగా

భూలోకమాత ఆలయానికి నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న గ్రామ పెద్దలు

ఎంవీపీకాలనీ: ఎంవీపీ కాలనీ సెక్టార్–11లోని శ్రీ భూలోకమాత ఆలయ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. పెదవాల్తేరు గ్రామ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కన్వీనర్‌గా పిడింట్ల ప్రసాద్ రెడ్డి(బుజ్జి) ఎన్నికయ్యారు. కమిటీ కో–కన్వీనర్‌గా వై.రమణారెడ్డి, సభ్యులుగా ఎం.లక్ష్మణ్‌రెడ్డి, ఎం.వెంకటరమణ, పి.శ్రీనివాస్‌రెడ్డి, గొలుసు అప్పలరెడ్డి తదితరులను ఎన్నుకున్నారు. గ్రామ పెద్దలు బోర అప్పలదాస్ రెడ్డి, బచ్చు తవిటరెడ్డి, మరడ శ్రీనివాస్‌రెడ్డి, వాకాడ బాపిరెడ్డి, దల్లి అప్పలరెడ్డి, బైరెడ్డి పోతన్నరెడ్డి, బోర కుమార్‌రెడ్డి, మద్ది శ్రీనివాస్‌రెడ్డిలు నూతన కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షణ కమిటీ పదాధికారులు, సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

కన్స్యూమర్ రైట్స్ కమిషన్ కమిటీల రద్దు

సీతంపేట: నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్‌లోని అన్ని కమిటీలను శుక్రవారం నుంచి రద్దు చేస్తున్నట్టు కమిషన్ వ్యవస్థాపక చైర్మన్ ఎం.వి.ఎల్.నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిషన్‌లోని విదేశీ, జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీలు, ఎంవోయూలు రద్దు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ రద్దు వెంటనే అమల్లోకి వస్తుందని, అవగాహన సదస్సులు, సామాజిక సేవా కార్యక్రమాలు చేయక పోవడంతో కమిటీలను రద్దు చేస్తున్నట్టు వెల్లడించారు.

స్విగ్గీ–జొమాటో రైడర్ల సమ్మెకు సిటు మద్దతు

దాబాగార్డెన్స్: స్విగ్గీ, జొమాటో రైడర్స్ డిమాండ్లను పరిష్కరించాలని, గతంలో ఇచ్చిన రేట్లు పునరుద్ధరించాలని, అన్యాయంగా తొలగించిన రైడర్స్‌కి ఐడీలు తిరిగి ఇవ్వాలని కోరుతూ చేపట్టిన సమ్మెకు సిటు మద్దతు ప్రకటిస్తోందని ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జొమాటో సంస్థ ఈ ఏడాది రూ.974 కోట్ల లాభం పొందిందని, లాభాల వెనుక రైడర్స్ కష్టం ప్రధానమని, అలాంటి రైడర్స్ సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమన్నారు. 13, 14 తేదీల్లో స్విగ్గీ, జొమాటో ఆర్డర్లు ఇవ్వకుండా విశాఖ ప్రజలు సంఘీభావం తెలపాలని కోరారు.

డంపర్ బిన్ శిథిలం



మద్దిలపాలెం: జీవీఎంసీ 15వ వార్డు సింహాద్రిపురం కాలనీలోని కమిషనర్ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన డంపర్ బిన్ శిథిలమైంది. దీన్ని తొలగించాలని నెల రోజులుగా జీవీఎంసీ పారిశుధ్య సిబ్బందికి ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. పాడైన డస్ట్‌బిన్‌ను తక్షణం తొలగించి కొత్తది ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

IN THE HON'BLE COURT OF PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM
E.P. 231/2023 in O.S.178/2023
Between:
Gubbala Kumari Sreedevi ...D.Hr/Plaintiff
And
Bugatha Anitha ...J.Dr/Defendant
వేలం ప్రకటన
[illegible]
SCHEDULE OF PROPERTY
All the house property bearing D.No. 4-102 comprising ground in plinth area of 480 Sft and first floor plinth area 480 Sft bearing Municipal Assesment No.10860 85358, Electrical Service Connection No.116518V028203946, 116518V02815 2077 in an extent of 28.88 Sq.yds being undivided and unspecified share out of 54.88 Sq.yds in Survey No.103/3 of Chinagadili, Ward No. 3, Sundar Nagar, Visakhapatnam with in the limits of G.V.M.C., is bounded as follows: East: 20 feet Road, West: Property belongs to K. Sanyasi Rao, North: Property belongs to J. Appala Naidu D.No.4-101, South: 5 feet Road.
DHR Value : Rs. 40,00,000/-
Amin Value : Rs. 60,00,000/-
JDR Value not furnished
(By Order of the Hon'ble Court)
K. MADHUSUDHANA RAO, Advocate
Off. 2nd Floor, Akhila Arcade, Asilmetta, Visakhapatnam-16, Cell: 998012912

20 ఏళ్ల సమస్యకు.. చక్కటి పరిష్కారం

కార్పొరేటర్ చొరవతో సీసీ రోడ్డు

హర్షం వ్యక్తం చేస్తున్న శివాజీపాలెం ప్రజలు



శివాజీపాలెంలో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్డు

బీచ్‌రోడ్డు: ఆ ప్రాంతం నగరంలోని ప్రముఖ ప్రాంతాల్లో ఒకటి. అక్కడి ఒక వీధి గత 20 ఏళ్లుగా సరైన రోడ్డుకు కూడా నోచుకోలేదు. ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో అయితే ఆ వీధి మొత్తం బురదమయంగా మారుతోంది. ఎంతో మంది ఎన్నో విధాలుగా ప్రయత్నించినప్పటికీ అక్కడ సరైన రోడ్డు మాత్రం వేయలేకపోయారు. ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించిన ఆ వార్డు కార్పొరేటర్ ఎట్టకేలకు ఆ వీధిలో సీసీ రోడ్డు వేయించి 20 ఏళ్ల నాటి సమస్యకు స్వస్తి పలికారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదే జీవీఎంసీ 20వ వార్డులోని శివాజీ పాలెం.

20 ఏళ్లుగా ఎదురుచూపులు..

తమ ప్రాంతంలో ఉన్న అన్ని వీధులు సీసీ రోడ్లతో కళకళలాడుతూ ఎటువంటి సమస్య లేకుండా ఉంటున్నాయి కానీ తమ వీధికి మాత్రం సీసీ రోడ్డు లేకపోవడం తీవ్ర సమస్యగా ఉండేదని స్థానికులు వాపోయేవారు. ఇదే విషయాన్ని ఎన్నోసార్లు జీవీఎంసీ అధికారుల దృష్టికి, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ పరిష్కారం కాలేదు. దీంతో ఆ వీధి ప్రజలు ఎప్పుడూ నిరాశ నిస్పృహలకు లోనవుతూ ఉండేవారు..

కార్పొరేటర్ దృష్టికి సమస్య..

గత 20 ఏళ్లుగా సరైన రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు తమ సమస్యను వార్డు కార్పొరేటర్ ముర్వల లక్ష్మీ సురేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఆమె జీవీఎంసీ అధికారులతో మాట్లాడారు. స్థానిక ప్రజలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపించారు. ఎట్టకేలకు ఆ వీధిలో సీసీ రోడ్డు వేసేందుకు అందరి చేత ఒప్పించి 20 ఏళ్ల నాటి సమస్యకు స్వస్తి పలికారు. దీంతో స్థానికులు కార్పొరేటర్ చొరవను కొనియాడుతున్నారు.

చాలా సంతోషంగా ఉంది



గడిచిన 20 ఏళ్లుగా మా వీధిలో సరైన రోడ్డు లేక రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఎట్టకేలకు కార్పొరేటర్ చొరవతో మా వీధిలో రోడ్డు వేయటం సంతోషంగా ఉంది. ముఖ్యంగా వర్షాకాలంలో వీధి మొత్తం బురద బురదగా ఉండేది. ఇప్పుడు ఆ సమస్య లేకుండా రోడ్డు వేయటం సంతోషకరం.

– గొప్పు సంతోష్ యాదవ్, స్థానికుడు

రోడ్డు సౌకర్యం కల అనుకున్నా..



మా వీధికి రోడ్డు వేయడం కలగానే మిగిలిపోతుంది అనుకున్నాం. కానీ కార్పొరేటర్ మా కలను నిజం చేశారు. ఎంతో మంది అధికారులు, ప్రజా ప్రతినిధులు మా వీధిలో రోడ్డు వేయాలని ప్రయత్నించినా వేయలేకపోయారు. మా కార్పొరేటర్ సమస్య గుర్తించి పరిష్కరించారు.

– వినయ్‌కుమార్, స్థానికుడు

సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తా..



మా వార్డులోని సమస్యలు నా దృష్టికి వస్తే పరిష్కారం కోసం ఎంత కష్టమైనా సరే కృషి చేసి సాధిస్తాను. ఈ రోడ్డు వేయటానికి స్థానికులు, జీవీఎంసీ అధికారులు సమన్వయంతో ముందుకు రావడం అభినందనీయం. వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటాను.

– ముర్వల లక్ష్మీ సురేష్, 20వ వార్డు కార్పొరేటర్

ఏయూ శతాబ్ది వేడుకలపై వర్క్‌షాప్



మాట్లాడుతున్న ఏయూ వీసీ ఆచార్య రాజశేఖర్

మద్దిలపాలెం: ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై శుక్రవారం అకడమిక్ సెనేట్ మందిరంలో విస్తృత స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాల ప్రణాళికపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్, డీన్లు, ఆచార్యుల సూచనలను వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ స్వీకరించి భవిష్యత్ కార్యక్రమాలకు ఒక రూపునిచ్చారు. ఈ వివరాలను వీసీ వెల్లడించారు. 'శతాబ్ది సంవత్సరానికి గుర్తుగా ఒక ప్రత్యేక నాణెం, పోస్టల్ స్టాంప్, పోస్టల్ కవర్‌ను విడుదల చేసేందుకు ప్రణాళిక రూపొందించాం. విశ్వవిద్యాలయంలోని విభాగాలు, ప్రయోగశాలలను విద్యార్థులకు, యువతకు పరిచయం చేసే ఉద్దేశంతో 'ఓపెన్ హౌస్'కార్యక్రమాన్ని నిర్వహించనున్నాం. ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లను భాగస్వాములను చేస్తూ వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించాం. అంతర్జాతీయ విద్యార్థులను భాగస్వాములను చేస్తూ ఒక బృహత్తర సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తాం. విశ్వవిద్యాలయాన్ని మరింత సుందరంగా మార్చడానికి, ప్రాంగణాన్ని పచ్చదనంతో నింపడానికి చర్యలు తీసుకుంటాం. మద్దిలపాలెం వైపు ప్రవేశ ద్వారం వద్ద ఒక ప్రత్యేకమైన ఆర్చ్‌ను, క్యాంపస్‌లో శతాబ్ది ప్రత్యేక పైలాన్‌ను నిర్మించేందుకు చర్చ జరిగింది. మెగా స్టార్టప్ చాలెంజ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నాం.' అని వీసీ వివరించారు. ప్రతి అంశానికి కమిటీలను ఏర్పాటు చేసి.. వాటి బాధ్యతలను క్రమపద్ధతిలో నిర్వహించాలని సూచించారు. వర్క్‌షాపులో భాగంగా అలుమ్ని వెబ్‌పేజీని వీసీ ప్రారంభించారు. పూర్వ విద్యార్థులు ఈ వెబ్‌సైట్‌లో ఉచితంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

స్వచ్ఛతకు ప్రాధాన్యం



స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేస్తున్న ఐఏఎస్‌ఈ అధ్యాపకులు, విద్యార్థులు

మద్దిలపాలెం: గాంధీ జయంతి స్వచ్ఛత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఐఏఎస్‌ఈ కళాశాలలో ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీతో కలిసి సంయుక్తంగా అధ్యాపకులు, విద్యార్థులు స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఐఏఎస్‌ఈ కళాశాల ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ నగరాజ కుమారి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల్లో పరిసరాల స్వచ్ఛత, వ్యర్థ పదార్థాల నిర్వహణ, పర్యావరణంపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. అనంతరం ఏయూ పరిసర ప్రాంతాలను శుభ్రపరచడంలో విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు.

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాక నేడు

మహారాణిపేట: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం విశాఖ వస్తున్నారు. గన్నవరం నుంచి విమానంలో ఉదయం 8.15 గంటలకు విశాఖ విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుంచి స్థానికంగా ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారు. రాత్రికి విశాఖలో బస చేస్తారు. 14న విశాఖ రైల్వేగ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారు. రెండు గంటలకు రోడ్డు మార్గం ద్వారా విజయవాడ వెళతారు.

BEFORE THE HON'BLE XI ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE TENALI, TENALI, GUNTUR, ANDHRA PRADESH
IA. No. 133 of 2025 IN O.S No. 4 of 2025
Between:
Vajrala Ram Mohan Rao and 4 Others ...Petitioners/Plaintiffs
And:
Gajula Lakshmi Padma and 12 Others ...Respondents/Defendants
To
R-5.
Teki Siva Rama Krishna Mohan, S/o. Late Teki Kanaka Sundaram., Aged about-55 Yrs, (Electrical Contractor), D.No. 53-17-48/11, Krishna College Road, Near Ramalayam, Maddilapalem, Visakhapatnam, Andhra Pradesh-530013
R-6.
Teki Sai Charan, S/o. Late Teki Kanaka Sundaram., Aged about-53 Yrs, (Private Employee), C/o. Siva Rama Krishna, (Electrical Contractor) D.No. 53-17-48/11, Krishna College Road, Near Ramalayam, Maddilapalem, Visakhapatnam, Andhra Pradesh - 530013
R-7.
Teki Indira, D/o. Late Teki Kanaka Sundaram., Aged about- 50 Yrs, C/o. Siva Rama Krishna (Electrical Contractor), D.No. 53-17-48/11, Krishna College Road, Near Ramalayam, Maddilapalem, Visakhapatnam, Andhra Pradesh - 530013

NOTICE

Please take Notice that, the above Petitioners / Plaintiffs filed I.A.133/2025 in OS.No.4/2025, directing the Respondents/ Defendants - 1 to 3, "not to sell the Suit Scheduled Property to any third party pending disposal of the suit by way of Ad-interim Injunction", and the above matter stands posted to **15-10-2025** for your appearance, therefore you should attend personally or through Advocate on **15-10-2025 at 10.30 am.,** before the honourable Court, if you failed to attend before the Honourable Court the said I.A. will be decided in your absence.

Dr. VAJRALA V. L.NARASIMHA RAO, Advocate
Flat-301, Samruddhi Residency, Tadepalli, Guntur-522501- Cell: 9849455856

BEFORE THE HON'BLE XI ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE TENALI, TENALI, GUNTUR, ANDHRA PRADESH
O.S No. 4 of 2025
Between:
Vajrala Ram Mohan Rao and 4 Others ...Plaintiffs
And:
Gajula Lakshmi Padma and 12 Others ...Defendants
To
D-5.
Teki Siva Rama Krishna Mohan, S/o. Late Teki Kanaka Sundaram., Aged about-55 Yrs (Electrical Contractor), D.No. 53-17-48/11, Krishna College Road, Near Ramalayam, Maddilapalem, Visakhapatnam, Andhra Pradesh - 530013
D-6.
Teki Sai Charan, S/o. Late Teki Kanaka Sundaram., Aged about-53 Yrs, (Private Employee), C/o. Siva Rama Krishna (Electrical Contractor), D.No. 53-17-48/11, Krishna College Road, Near Ramalayam, Maddilapalem, Visakhapatnam, Andhra Pradesh - 530013
D-7.
Teki Indira, D/o. Late Teki Kanaka Sundaram., Aged about-50 Yrs, C/o. Siva Rama Krishna (Electrical Contractor), D.No. 53-17-48/11, Krishna College Road, Near Ramalayam, Maddilapalem, Visakhapatnam, Andhra Pradesh - 530013

SUMMONS

Please take Summons that, the above Plaintiffs filed above suit for "Declaration and for recovery of possession of the plaint scheduled Property" and the above matter stands posted to **15-10-2025** for your appearance, therefore you should attend personally or through Advocate on **15-10-2025 at 10.30 am.,** before the honourable Court, if you failed to attend before the Honourable Court the said Suit will be decided in your absence.

Dr. VAJRALA V. L.NARASIMHA RAO, Advocate
Flat-301, Samruddhi Residency, Tadepalli, Guntur-522501- Cell: 9849455856

ఉద్యోగాల కల్పనలో కూటమి ప్రభుత్వం విఫలం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏఐవైఎఫ్ సభ్యులు

బీచ్‌రోడ్డు: రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకీ పెరిగిపోతోందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఏఐవైఎఫ్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి కెంగువ అచ్యుతరావు విమర్శించారు. శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరుద్యోగి ఆవేదన సదస్సు పోస్టరు ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 18 నుంచి జరగనున్నాయని ఈ సమావేశాల్లో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించాలని కోరారు. ఎన్నికల్లో నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి ఎప్పుడు ప్రారంభిస్తారో, విధి విధానాలు ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం జిల్లాలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు కార్పొరేట్ కంపెనీలకు తక్కువ ధరకు ఇస్తున్నప్పటికీ అవి కార్యకలాపాలు నిర్వహించటం లేదని దీని వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి దొరకడం లేదన్నారు. మంత్రులు ఆర్భాటంగా ప్రకటనలు గుప్పిస్తున్నారని అన్నారు. టీసీఎస్, కాగ్నిజట్, అదాని డేటా సెంటర్లు తక్షణమే తమ కార్యకలాపాలు నిర్వహించేలా ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారని గుర్తు చేశారు. ఏడాదిన్నర లో ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో చెప్పాలన్నారు. జనవరిలో ఉద్యోగాల నోటిఫికేషన్ ప్రకటించాలని, అమరావతి ఫ్రీజోన్ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే డిమాండ్లతో ఈనెల 17న విజయవాడలో జరగనున్న నిరుద్యోగి ఆవేదన సదస్సులో పెద్ద ఎత్తున యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి కొమరం సందీప్, సభ్యులు హేమంత, ఉదయ్, దుర్గా అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనంతా దగా, మోసాలే..



10వ వార్డులో వృద్ధుడికి కరపత్రం అందిస్తున్న తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు



18వ వార్డులో మహిళకు కరపత్రం అందజేస్తున్న మొల్లి అప్పారావు, పార్టీ శ్రేణులు

ఆరిలోవ: కూటమి ప్రభుత్వం మహిళలను మోసం చేస్తోందని వైఎస్సార్‌సీపీ తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు అన్నారు. 10వ వార్డు వివేకానందనగర్‌లో శుక్రవారం బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ వార్డు అధ్యక్షుడు పతివాడ కనకరాజు, స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ మోసాలు, వైఫల్యాలపై ముద్రించిన కరపత్రాలను నివాసులకు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలను ఏవిధంగా మోసం చేస్తుందో వివరించారు. అనంతరం మొల్లి అప్పారావు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కూటమి పార్టీల నాయకులు ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేకపోతున్నారన్నారు. ఎంతో ఆశతో ఓటు వేసిన ప్రజలను హామీలు నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. ఈ ప్రభుత్వం గద్దె దిగేలా ప్రజలు ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి చొక్కర శేఖర్, జిల్లా కార్యదర్శి బొండా శ్రీనివాసరావు, వెంకటలక్ష్మి, శ్రీను, నర్సింహమూర్తి, గోవింద్, తులసి, ఆనంద్, రత్తయ్య, రాహుల్, మౌళి, జయశ్రీ, రాధ తదితరులు పాల్గొన్నారు.

మోసాలతోనే చంద్రబాబు గద్దెనెక్కారు..

ఎంవీపీకాలనీ: గత ఎన్నికల్లో మోసాలకు పాల్పడే ముఖ్యమంత్రి చంద్రబాబు గద్దెనెక్కారని వైఎస్సార్‌సీపీ తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు అన్నారు. పార్టీ 18వ వార్డు అధ్యక్షుడు ఉమ్మిడి కల్యాణ్ ఆధ్వర్యంలో శుక్రవారం వార్డులో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. మహిళలకు ప్రతి నెలా రూ.1,500, నిరుద్యోగులకు ఏడాదికి రూ.3000, 50 ఏళ్లకే పెన్షన్ పథకాలు ఏమయ్యాయంటూ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో మహిళపై నేరాల్లో దేశంలో 2వ స్థానంలో రాష్ట్రం నిలవడం సిగ్గుచేటన్నారు. ఈ దుర్మార్గపు పాలన అంతమొందించడంలో మహిళలు ప్రధాన భూమిక పోషించాలని సూచించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కూటమి మోసాలను వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ పేర్ల విజయచందర్, వాసుపల్లి ఎల్లాజీ, దళాయి ఈశ్వరరావు, సురేష్, పరదేశి తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక హంగులతో వీఎంఆర్‌డీఏ నర్సరీ



వీఎంఆర్‌డీఏ సెంట్రల్ నర్సరీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి తదితరులు

ఎంవీపీకాలనీ: ఎంవీపీ కాలనీ సెక్టార్–7లోని వీఎంఆర్‌డీఏ సెంట్రల్ నర్సరీ సేవలు పునఃప్రారంభమయ్యాయి. దాదాపు రూ.1 కోటి వ్యయంతో వీఎంఆర్‌డీఏ ఈ నర్సరీని ఆధునికీకరించింది. ఇటీవల ఈ పనులు పూర్తి కావడంతో శుక్రవారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శిలాఫలకాన్ని ఆవిష్కరించి నర్సరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పచ్చదనం పెంపొందించడంలో ఈ నర్సరీ క్రియాశీలకపాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన నర్సరీ కార్యాలయం, బనియన్‌ట్రీ, ఇండోర్ డిస్‌ప్లే పాయింట్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ విశ్వనాథన్, కార్పొరేటర్ మంగవేణి, ప్రధాన ఇంజినీర్ వినయ్‌కుమార్, ఇతర ఇంజినీరింగ్ అధికారులు మధుసూదన్‌రావు, విశ్వనాథ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీ బయోటిక్స్ విక్రయం నేరం

మహారాణిపేట: ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయోటిక్స్ విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డ్రగ్ కంట్రోల్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.విజయకుమార్ హెచ్చరించారు. శుక్రవారం సిరిపురంలోని చిల్డ్రన్స్ ఎరీనాలో జిల్లా డ్రగ్ అసోసియేషన్, స్మార్ట్ విశాఖ కెమిస్ట్ వెల్ఫేర్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కెమిస్టులు, డ్రగ్గిస్టులు నిరంతర పర్యవేక్షణలో ఉన్నారని, అక్రమాలకు పాల్పడే వారిపై తరచుగా తనిఖీలు నిర్వహిస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గీతం యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్. స్వర్ణలత యాంటీబయోటిక్స్ వినియోగం, వాటి దుష్ప్రభావాలపై ప్రసంగించారు. డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ ఎం. శ్రీనివాస రావు ఆన్‌లైన్ నేషనల్ డ్రగ్స్ లైసెన్సింగ్ సిస్టమ్‌కు సంబంధించిన సాంకేతిక అంశాలపై వివరణ ఇచ్చారు. సేల్స్ లైసెన్సింగ్ సిస్టమ్‌లో దరఖాస్తులు, అనుమతులపై అవగాహన కల్పించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు వి.అభిప్రియ, కున కల్యాణి, ఇందిరా భారతి, ఎస్.కల్యాణి, సుమారు 650 మంది ఫార్మసిస్టులు, కెమిస్టులు పాల్గొన్నారు.

సచివాలయాలకు చేరాలంటే.. బురద దాటాల్సిందే..!



ఆరిలోవ పాత పీఎస్ వెనుక బురదమయమైన మూడు సచివాలయాలకు వెళ్లే దారి

ఆరిలోవ: ఆరిలోవలో సచివాలయాలకు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. జీవీఎంసీ 12వ వార్డులో పాత పోలీస్ స్టేషన్ వెనుక రెండు తుఫాన్ భవనాలున్నాయి. వాటిలో మూడు వార్డు సచివాలయాలు ఏర్పాటు చేశారు. ఒక భవనంలో 1, 2 నంబర్ల సచివాలయాలు, మరో భవనంలో 21 నంబర్ సచివాలయం నిర్వహిస్తున్నారు. ప్రధాన రహదారి నుంచి ఆయా సచివాలయాలకు వెళ్లడానికి విశాలమైన ఖాళీ స్థలముంది. దానిలో పోలీసులు దొంగల నుంచి పట్టుకున్న వాహనాలు, రోడ్డు ప్రమాదాలకు గురైన వాహనాలు, సీజ్ చేసిన వాహనాలను ఉంచారు. అక్కడి నుంచి ఏడాది కిందట ఆరిలోవ పోలీస్ స్టేషన్‌ను వేరేచోటకు తరలించారు. వాహనాలను మాత్రం అక్కడే వదిలేశారు. దీంతో వాహనాల మధ్య మిగిలిన సన్నని దారిలోనే ప్రజలు సచివాలయాలకు వెళ్లి వస్తున్నారు. వర్షం పడితే ఆ రహదారి బురదమయమవుతోంది. చుట్టూ వాహనాల మధ్యలో బురద నీటిలోనే సచివాలయాలకు వెళ్లాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సచివాలయాల సిబ్బంది కూడా వారి వాహనాలను సైతం నిలపడానికి వీలులేని పరిస్థితి నెలకొంది. శుక్రవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి ఈ దారంతా బురదమయమైంది. మార్గానికి ఇరుపక్కలా వర్షపు నీరు నిల్వ ఉండిపోయింది. ఏళ్లు గడిచినా జీవీఎంసీ అధికారులు మాత్రం ఈ సమస్యలను పరిష్కరించకుండా వదిలేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

వీఎంఆర్‌డీఏ జోనల్ కార్యాలయాలు ప్రారంభం



మాట్లాడుతున్న వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ విశ్వనాథన్

విశాఖ సిటీ: వీఎంఆర్‌డీఏ పరిపాలన సౌలభ్యం కోసం అనకాపల్లి, విజయనగరంలో నూతనంగా నిర్మించిన వీఎంఆర్‌డీఏ జోనల్ కార్యాలయాలను సంస్థ చైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ శుక్రవారం వీఎంఆర్‌డీఏ సమావేశ మందిరం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనకాపల్లి, విజయనగరం ప్రాంత ప్రజలకు పరిపాలన పరంగా మరింత చేరువ కావడానికి వీలుగా వీఎంఆర్‌డీఏ నూతనంగా జోనల్ కార్యాలయాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. విజయనగరంలో రూ.47.95 లక్షలు, అనకాపల్లిలో రూ.33.5 లక్షలతో ఈ కార్యాలయాలను పునర్నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ విభాగాధిపతులు మురళీకృష్ణ వినయ్ కుమార్, హరిప్రసాద్, సుజాతా శివానీ, భవానీ శంకర్, మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 23 వినతులు

డాబాగార్డెన్స్: జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 23 వినతులు వచ్చాయని చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకరరావు తెలిపారు. సీపీలు, డీసీపీలు, ఏసీపీలతో కలిసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించారు. జోన్–1 నుంచి ఒకటి, జోన్–2 నుంచి రెండు, జోన్–3 నుంచి మూడు, జోన్–4 నుంచి రెండు, జోన్–5 నుంచి ఐదు, జోన్–6 నుంచి ఒకటి, జోన్–8 నుంచి తొమ్మిది వినతులు అందాయని ఆయన తెలిపారు. నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని సీసీపీ ఆదేశించారు.

వాల్తేర్ డివిజన్‌లో ముగిసిన హిందీ పక్షోత్సవాలు



హిందీ మ్యాగజైన్‌ను ఆవిష్కరిస్తున్న డీఆర్‌ఎం లలిత్ బోహ్రా, అధికారులు

తాటిచెట్లపాలెం: ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేర్ డివిజన్ పరిధిలో ప్రారంభమైన హిందీ పక్షోత్సవాలు శుక్రవారంతో ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా హిందీ వ్యాస రచన, నోట్, డ్రాఫ్టింగ్ పోటీలు, వక్తృత్వం, చిత్రం ఆధారిత ఆర్టికల్ రైటింగ్, షబ్దాక్షరి వంటి వివిధ పోటీలు నిర్వహించారు. హిందీ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆయా విభాగాల్లో హిందీ అధికారి, డివిజనల్ కమర్షియల్ మేనేజర్ పూజా సింగ్ నేతృత్వంలో నిర్వహించిన హిందీపై సెమినార్, ఇంటరాక్టివ్ శిక్షణ కార్యక్రమాల్లో రైల్వే సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బహుమతులు, ప్రశంసాపత్రాలను గెలుచుకున్నారు. ముగింపు సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డీఆర్‌ఎం లలిత్ బోహ్రా మాట్లాడుతూ హిందీ భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వాల్తేర్ డివిజన్ ముద్రించిన ప్రత్యేక మ్యాగజైన్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏడీఆర్‌ఎంలు మనోజ్‌కుమార్ సాహూ(ఆపరేషన్స్), ఇ.శాంతారాం (ఇన్‌ఫ్రా), ఇతర అధికారులు పాల్గొన్నారు.